13–04–2020

అమరావతి

# కోవిడ్ –19 నివారణా చర్యలపై సీఎం శ్రీ వైయస్.జగన్ మోహన్ రెడ్డి  సమీక్ష

- అమరావతి:కోవిడ్ నివారణా చర్యలపై క్యాంపు కార్యాలయంలో సీఎం శ్రీ వైయస్.జగన్ సమీక్ష
- కుటుంబ సర్వేద్వారా వ్యాధి లక్షణాలు ఉన్నట్టుగా గుర్తించిన వారికి ముందుగా పరీక్షలు చేయాలి: సీఎం శ్రీ వైయస్.జగన్
- ఎయిమ్స్ వైద్యులతోనూ మాట్లాడి అత్యుత్తమ వైద్యవిధానాలను వైరస్ సోకినవారికి అందించాలి
- పేషెంట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా వివిధ దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలపై దృష్టి పెడుతున్నామన్న అధికారులు
- అలాగే రోజుకు 1100 నుంచి 1200 వరకూ పరీక్షలు చేయిస్తున్నామని వెల్లడి
- ఆక్సిజన్ సప్లైకి లోటు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్న వైద్యులు
- జిల్లా అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని సీఎంకు తెలిపిన అధికారులు
- అనంతపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కోవిడ్ పేషెంట్లకోసం కనీసం 400 బెడ్లను అందుబాటులోకి తీసుకురావాలన్న సీఎం
- రోజుకు 10వేల చొప్పున పీపీఈలను రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తున్నామన్న అధికారులు
- ఎన్– 95 మాస్క్‌లు కూడా రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యేలా ప్రయత్నాలు చేయాలన్న సీఎం
- సంబంధిత పరిశ్రమలకు చెందిన వారితో మాట్లాడి ఇక్కడే ఉత్పత్తి అయ్యేలా చూడాలన్న సీఎం
- క్వారంటైన్, ఐసోలేషన్ కేంద్రాల్లో శానిటేషన్ సమస్యలు ఉండకూడదని అధికారులకు సీఎం ఆదేశం

## వ్యవసాయరంగంలో పరిస్థితులపై సీఎం సమీక్ష

- రబీలో భాగంగా పండించిన ప్రాంతాల్లో సగం మేర నూర్పిడి పూర్తయ్యిందని తెలిపిన అధికారులు
- ధరల పరంగా ప్రస్తుతానికి ఇబ్బంది లేదని తెలిపిన అధికారులు
- ఉద్యానవన ఉత్పత్తులు కూడా బయట రాష్ట్రాలకు వెళ్తున్నాయని,
- కాకపోతే ఇతర రాష్ట్రాల్లో మార్కెట్ల సమయాన్ని పెంచాల్సి ఉందని తెలిపిన అధికారులు
- దీన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని చెప్పిన అధికారులు
- అరటిని మరింత ఎక్కువగా ఇతర రాష్ట్రాలకు పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు
- అరటిని స్థానిక మార్కెట్లకు పంపించే ప్రయత్నాలు కొనసాగించాలన్న సీఎం
- ప్రభుత్వం ఆలోచిస్తున్న జనతా బజార్లకు ఒక ముందస్తు సన్నాహకం అవుతుందన్న సీఎం
- ఎక్కడెక్కడ మార్కెటింగ్‌కు అవకాశం ఉందనే దానిపై మ్యాపింగ్ కూడా చేయాలని అధికారులకు ఆదేశాలు
- అలాగే బయట రాష్ట్రాలకు చేపల రవాణా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం
- అస్సాం, వెస్ట్ బెంగాల్, బీహార్, యూపీ మార్కెట్లు ఓపెన్ చేయించేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలన్న సీఎం
- అలాగే అమెరికా, యూరోప్ లాంటి దేశాలకు రొయ్యల ఎగుమతిపైనా తగిన ప్రయత్నాలు చేయాలన్న సీఎం
- నిత్యావసర వస్తువుల ధరలపై తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు
- ప్రతి దుకాణం వద్ద తప్పనిసరిగా ప్రకటించిన ధరలతో బోర్డులు పెట్టాలని ఆదేశం
- ఆ బోర్డుల్లో పేర్కొన్న ధరలకన్నా ఎక్కువకు అమ్మితే కచ్చితంగా కఠిన చర్యలు తీసుకోవాలన్న సీఎం

- రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని చికెన్, గుడ్లు, చేపల విక్రయంకోసం భౌతిక దూరం పాటించేలా ఒక వ్యూహాన్ని సిద్ధంచేయాలని సీఎం ఆదేశం
- కరోనా నేపథ్యంలో మనవతా దృక్పథంతో వ్యవహరించాలని మరోసారి అధికారులకు స్పష్టం చేసిన సీఎం
- ఎవరైనా రేషన్ అడిగితే.. వారికి ఇబ్బంది ఉందని గ్రహించి వెంటనే పరిశీలన చేసి రేషన్ ఇవ్వాలని ఆదేశం
- విపత్తు నేపథ్యంలో దేన్నైనా ప్రజలకు ఇచ్చే కోణంలోనే అధికారులు ఆలోచన చేయాలన్న సీఎం
- అలాగే రేషన్ ఇచ్చిన వారు అందరికీ వేయి రూపాయల సహాయం కూడా అందేలా చూడాలన్న సీఎం
- ప్రస్తుతం కార్డులు లేకుండా రేషన్ అడుగుతున్నవారిచేత దరఖాస్తు చేయించాలన్న సీఎం
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కూడా కార్డులు మంజూరుచేసేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం